

వేడుకగా సౌమ్యనాథునికి పుష్పయాగం



పుష్పయాగం నిర్వహిస్తున్న టిటిడి అర్చకులు

నందలూరు : టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌమ్య నాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సౌమ్యనాథుని పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామికి ప్రత్యేక పూలతో వేద పారాయణులు సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు ఘనంగా పుష్పయాగం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గోవింద నామ స్మరణలతో ఆలయం మారు మోగించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఇ. నటేష్ బాబు, సూపరింటెండెంట్ వెంకటేష్, ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పేదరికం విద్యకు ఆటంకం కాకూడదు : 'గడికోట'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-సంబేపల్లె(రాయచోటి)

విద్యకు పేదరికం ఏ మాత్రం ఆటంకం కాకూడదనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మఒడి పథకం 4వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఇఒ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ తల్లీ తన బిడ్డలను బడికి పంపలేని పరిస్థితులు రాకూడదన్న ఉద్దేశ్యంతో వరుసగా నాల్గవ ఏడాది అమ్మ ఒడి కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. విద్యారంగానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మనబడి. నాడు నేడు, ఇంగ్లీష్ మీడియం విద్య, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, అంగన్వాడీలును వైఎస్‌ఆర్ ప్రీ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌గా మార్పు తదితర పథకాలును అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాల కేలెండర్‌ను ఏర్పాటు చేసి, ప్రతి హామీని అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ముఖ్యమంత్రి జగన్ విద్యార్థులకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారన్నారు. మండలంలో 3528 విద్యార్థులకు గాను రూ.5.29 కోట్లు లబ్ధి పొందడం జరిగిందన్నారు. నాలుగేళ్లలో రాయచోటి నియోజక వర్గంలో అమ్మఒడి ద్వారా అందిన సాయం రూ.200 కోట్ల మేర లబ్ధి పొందుతారన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, ఆశయాలతో పట్టుదల, క్రమశిక్షణలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యపై ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ఈ రాష్ట్ర ఆస్తిగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు. రాయచోటిలో బాలికలకు మూడవ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలోనే విద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో పీజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి దానిని యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, ఎంఇఒ రమాదేవి, ప్రధానోపాధ్యాయుల నరసింహారెడ్డి, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి,మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకటరమణారెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర, రఘునాథరెడ్డి, దండు నాగభూషన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- కార్పొరేషన్ డైరెక్టర్లు కలీమ్, నరసింహులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు అన్నారు. శుక్రవారం గండబోయనపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ముఖాల్లో సంతోషం, చిరునవ్వును చూడాలన్న సత్సంకల్పంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని, కుల, మతాలు, పార్టీలకతీతంగా, పేదరికమే ప్రామాణికంగా లంచాలకు అవకాశం ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేస్తున్నారన్నారు. ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి గండబోయనపల్లి గ్రామ ప్రజలకు కొండంత అండగా నిలిచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని, ఎప్పుడూ నియోజకవర్గంలో అందుబాటులో ఉండే నాయకులనే ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవాలన్నారు. హైదరాబాద్, ఢిల్లీలో ఉంటూ ఎన్నికల సమయంలో సందర్శకులుగా వచ్చే నాయకులను ఎన్నుకుంటే అభివృద్ధి కుంటుబడడమే కాకుండా, ప్రజలు దైనందిన అవసరాలకు తీవ్ర కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్‌ఖాన్, వైస్ ఎంపిపిలు వెంకట్రమణ, కిరణ్‌కుమార్, ఎఒ హేమలత, పంచాయతీ కార్యదర్శి పాండురంగం, నాయకులు సంజీవరెడ్డి, ఉత్తన్న, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న డైరెక్టర్లు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సిసి కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. పట్టణంలోని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలలో భాగంగా శుక్రవారం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెహ్రూబజార్, శాస్త్రీవీధి, అప్పారావు స్ట్రీట్, ఆర్‌ఆర్ స్ట్రీట్ వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనల దృష్ట్యా ఒకరోజు రోడ్డుకు ఎడమవైపు మరొక రోజు రోడ్డుకు కుడి వైపు వ్యాపారస్తులు టూ వీలర్స్ పార్కింగ్ చేయించి సామాన్య ప్రజలకు ట్రాఫిక్‌కు ఎలాంటి అవాంతరాలులేకుండా చూడాలని సూచించారు. రోడ్లు వెడల్పు తక్కువగా ఉన్నందువల్ల పట్టణ జనాభా ఎక్కువగా ఉన్నందున కొన్నిచోట్ల ట్రాఫిక్ సమస్యలు ఉంటాయని అందుకోసం వ్యాపార వర్గాలు, ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. షాపుల ముందు నో పార్కింగ్ బోర్డులు, వన్‌సైడ్ పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సరుకులు లోడింగ్ అన్‌లోడింగ్ వ్యవహారాలు రాత్రి 10 గంటల తర్వాత చేయించుకోవాలని వ్యాపారులకు తెలియజేశారు. ప్రతి ఒక్క దుకాణదారుడు సిసి కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని వాటిని రోడ్డుకు కూడా కవర్ అయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ లోపల అందరూ తప్పకుండా సిసి కెమెరాలు పట్టణంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాము తనిఖీ చేసి సిసి కెమెరాలు లేని దుకాణదారులకు నోటీసులు ఇస్తామన్నారు. పట్టణంలో నేరాల నియంత్రణకు శాంతిభద్రతల పరిరక్షణకు సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఎస్.మహబూబ్ బాషా, వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ పాల్గొన్నారు.




నర్సరీ యజమానికి నోటీసు ఇస్తున్న ఉద్యాన శాఖ అధికారి

నర్సరీ యజమానులకు నోటీసులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలోని నర్సరీ యజమానులకు శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి ఎం.వెంకట భాస్కర్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొప్పాయి నారు పెంచుతున్న నర్సరీ యజమానులు ఉద్యాన శాఖ ద్వారా లైసెన్సు పొందకుండా, లైసెన్సు రెన్యువల్ చేయించుకొని నర్సరీ యజమానులకు నోటీసులు అందజేస్తున్నామని, ఈ నోటీసు ప్రకారం నిర్ణీత గడువులోగా ఉద్యాన శాఖ నుండి లైసెన్సులు పొందని ఎడల నర్సరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండలంలో ఉన్న ప్రతి నర్సరీ యజమాని ఉద్యాన శాఖ వారి నిబంధనలు తప్పకుండా పాటించాలని అలా పాటించని నర్సరీల లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. నర్సరీ యజమానులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు న్యాయమైన మొక్కలను అందించడానికి నర్సరీ యాక్ట్ 2010 ప్రకారం తప్పనిసరిగా సంబంధిత రిజిష్టర్లు నిర్వహించాలని నర్సరీ యాజమాన్యాలకు తెలియజేశామన్నారు. రైతులు కూడా లైసెన్స్ కలిగిన నర్సరీలలో మాత్రమే నారును కొనుగోలు చేయాలని కొనుగోలుకు సంబంధించిన రసీదును తప్పనిసరిగా నర్సరీ యాజమాన్యం నుండి తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు హరిబాబు పాల్గొన్నారు.

షంషాద్‌బేగంకు పిహెచ్‌డి ప్రదానం



వేంపల్లె: ఆర్‌జెయుకెటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో పని చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ షంషాద్ బేగంకు పిహెచ్‌డి ప్రదానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఈమె డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ సాధించారు. మారుతి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సాయికుమార్ పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారు. షంషాద్ బేగం పిహెచ్‌డి పూర్తి చేయడంతో ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



తలపడుతున్న కర్నూలు, చిత్తూరు జట్లు

అర్జున్ టెండూల్కర్ సెంచరీ

ప్రజాశక్తి - కడప



అనంతపురం జట్టుకు చెందిన అర్జున్ టెండూల్కర్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించి 150 (సెంచరీ) పరుగులు చేయడంతో మొదటి ఇన్నింగ్స్ లో అనంతపురం జట్టు 397 పరుగుల భారీ స్కోరు సాధించింది. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కడపలో ఏసీఏ అండర్-19 సౌత్ జోన్ మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభ మ్యాచ్‌లో కడప-అనంతపురం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన అంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 72.1 ఓవర్లలో 397 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని పి. అర్జున్ టెండూల్కర్ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించాడు. 120 పంతులను ఎదుర్కొని 20 బౌండరీలు, 8 బౌండరీ సిక్సుల సహాయంతో 150 పరుగులు (సెంచరీ) చేశాడు. కే. హెచ్. వీరారెడ్డి 85 పరుగులు చేశాడు. కడప జట్టులోని ఎస్‌ఎండి అస్లాం 3, ఏ నాగ కుళ్లాయప్ప 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కడప జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 18.0 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసింది. ఆ జట్టులోని విజయ్ రామిరెడ్డి 23, డి. రణధీర్ 14 (నాటౌట్) పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని లీలా సాయి 3 మూడు వికెట్లు తీసుకున్నాడు.

జనాభా నియంత్రణకు విస్తృత ప్రచారం : జెసి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విస్తృతంగా పెరుగుతున్న జనాభాను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహనతో పాటు. ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ఈ నెల 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా నియంత్రణ కొరకు అర్హులైన దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులను తప్పక పాటించాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే విధంగా పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ కూడలి నుండి బంగ్లా వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో ప్రపంచ జనాభా దినోత్సవం అనే అంశంపై వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతుల్లో ఒకరికి లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి నగదు బహుమతి అందిస్తామని చెప్పారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రోత్సహించిన వైద్య సిబ్బందికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'మిట్స్'ను సందర్శించిన తైవాన్ డీన్‌లు

ప్రజాశక్తి-కురబలకోట

ప్రపంచ దిగ్గజ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన తైవాన్‌లోని ఆసియా విశ్వవిద్యాలయ డీన్‌లు ఐదుగురు శుక్రవారం మిట్స్ కళాశాలను సందర్శించారు. ఇంటర్నేషనల్ కాలేజీ డీన్ డాక్టర్ యింగ్‌హుయ్, కాలేజ్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ చింగ్-హీన్‌హ్సు, కాలేజ్ ఆఫ్ ఇన్ఫర్‌మేన్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ చున్-వీలిన్, కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ చార్లెస్ సిఎస్, ఇండస్ట్రీ అకాడమీ సహకార డీన్ వాంగ్ తదితరులు కళాశాలలో అకడమిక్ ఎక్స్‌లెన్స్ ఇంటర్న్‌షిప్‌లు, సహకార కార్యకలాపాలు, ఎంఎస్‌తో సహా ఇతర వర్చువల్ కార్యకలాపాలపై కళాశాలలో డీన్‌లతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ మాట్లాడుతూ ఆసియా యూనివర్సిటీ- తైవాన్‌కు మిట్స్ కళాశాలకు ఇది వరకు ఉన్న ఎంఒయుని పునరుద్ధరించారని పేర్కొన్నారు. తదుపరి విద్యా సహకారం కోసం కాలేజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌తో ఒప్పందంపై సంతకం చేసారని చెప్పారు. ఆసియా యూనివర్శిటీ యొక్క కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌తో కూడా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. మిట్స్ ఎంబిఎ విభాగంతో ఎంఒయు కుదుర్చుకుందని తెలిపారు. ఇంటర్నేషనల్ కాలేజీ డీన్ డాక్టర్ యింగ్‌హుయ్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో ఇదివరకే మిట్స్ కలశాల నుంచి 25 మంది విద్యార్థులు ఎంఎస్ డిగ్రీలు చేశారని, ఇప్పటికి ముగ్గురు విద్యార్థులు పిహెచ్‌డిలు చేస్తున్నారని, మిట్స్ కళాశాల నుంచి మెరిట్ విద్యార్థులను ఆసియా యూనివర్సిటీకు పంపి వారి ఉన్నత చదువులకు సహకరించిన మిట్స్ కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరికి అభినందనలు తెలియజేసారు. ఆసియా యూనివర్సిటీ, తైవాన్ నుంచి స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం, ఇంటర్న్‌షిప్‌కు పూర్తి సహకారం అందజేస్తామని, పరిశోధనల పరంగా మిట్స్, ఆసియా యూనివర్సిటీలు కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంటర్నేషనల్ డీన్ డాక్టర్ శ్రీమంతబసు, సీనియర్ మేనేజర్ యు.విజయ లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కమల్ బాషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తైవాన్ డీన్ డాక్టర్ యింగ్‌హుయ్

రాహుల్‌పై అక్రమ కేసు ఎత్తేయాలని కాంగ్రెస్ నిరసన



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసు ఎత్తేయాలని నిరసనగా రాయచోటి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.అల్లా బకాష్ సిఎల్‌పి ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బిజెపి పెట్టిన అక్రమ పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టు స్టే ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్ష నాయకులపై దేశవ్యాప్తంగా బిజెపి అక్రమ కేసులు పెట్టి వేధించడం శోచనీయమని తెలిపారు. బిజెపి తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ భయపడదని పేర్కొన్నారు. పోలీసులను, న్యాయవ్యవస్థను అడ్డం పెట్టుకుని రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులు పెట్టాలనుకోవడం దుర్మార్గమైన చర్య. మోడీ అవినీతి, అక్రమాలను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన రాహుల్‌పై బిజెపి కక్ష సాధింపు చర్యలు అమానుషమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై బిజెపి పెట్టిన అక్రమ కేసులపై దేశం యావత్తు గర్హిస్తుందని బిజెపి, మోడీ, అమిత్‌షా నిరంకుశ, నియంతృత్వ పాలనకు త్వరలోనే దేశ ప్రజలు చరమగీతం పాడుతారని తెలిపారు. రాహుల్ గాంధీపై అక్రమ కేసులు విషయమై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం బిజెపి నియంతృత్వ, అవినీతి, అక్రమాలకు ఎదురొడ్డి పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ కొనియాడారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఖదీర్, మంజునాథ, నరేష్, చెన్నకృష్ణ దినకర్, రమణమ్మ, రఫీక్, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల స్థాపన విరివిగా జరగాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ విసిహాల్లో 14వ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సత్వరమే అనుమతులను ఇచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని, రుణాల మంజూరు త్వరితగతిన చేయాలనీ వారికి తెలిపారు. పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులు ఏ శాఖవద్దా పెండింగ్ ఉండకూడదని, నిర్ణీత కాలవ్యవధిలో వాటిని అనుమతించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. పరిశ్రమల పెట్టుబడి రాయితీలకు సంబంధించి 40 దరఖాస్తులు వచాయని, 4.2 కోట్ల రాయితీ, విద్యుత్ రాయితీలకు సంబంధించి 9 క్లైములకు గాను 10.3 లక్షల రాయితీ , పావలా వడ్డీ కింద 5 క్లైములకు గాను 4.5 లక్షల రాయితీ ఇవ్వడం జరిగిందని కమిటి వారు జే సి కి తెలిపారు. ఎపిఐఐసి కింద వచ్చిన 12 బ్లాక్ కేటాయింపుల దరఖాస్తులకు గాను 11 దరఖాస్తులను కమిటీ వారు ఆమోదించారు. ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తిదారులకు సంబంధించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఆహార భద్రత అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూమి రాయితీ కోసం వచ్చిన ఒక దరఖాస్తుకు సంబంధించి ఎస్ సి అర్హత సర్టిఫికేట్ ను కమిటీ ఆమోదం తెలిపిందిన్నారు.పిఎంఇజిపి కింద ముందుకు వచ్చే వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఖాది బోర్డు ఎడిని తర్వాతి సమావేశాలకు హాజరు కావాలని ఆదేశించారు. కొత్త పరిశ్రమ స్థాపన వల్ల జిల్లాకు టాక్స్ ద్వారా వచ్చే రాబడి, కలిగే ఉపాధి, పెట్టుబడి, ఎగుమతి, దిగుమతి వంటి అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద పెండింగ్ దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె.నాగరాజ, ఎస్‌పిడిసిఎల్ ఇఇ చంద్రశేఖర్, జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మి, ఎపిఐఐసి జడ్‌ఎం, ఎఫ్ఐసిసిఐ సమన్వయకర్త రామకృష్ణ, దళిత సంఘ సమన్వయకర్త రాజశేఖర్, ఎల్‌డిఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



నందులూరు రైల్వే కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రైల్వే అభివృద్ధికి కృషి : 'మేడా'

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు రైల్వే అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కేంద్రాన్ని. మూతపడిన లోకో షెడ్డు, రైల్వే స్టేషన్, కార్మికుల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందలూరు రైల్వేకి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. అలాంటి రైల్వే కేంద్రాన్ని కొందరు రైల్వే అధికారులు నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్న వదంతులు వినపడుతున్నాయి అన్నారు. బ్రిటిష్ పరిపాలన నుండి నందలూరు రైల్వే కేంద్రంలో చెన్నై-ముంబై మార్గంలో తిరిగే ప్రతి రైలు నిలబడేదని ప్రస్తుతం రైళ్లు కూడా నిలబడకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడ నుండి రైలు ఏమన్నా విదేశాలకు వెళ్తున్నాయని ప్రశ్నించారు. ఒక రైలు ఒక స్టేషన్లో నిలుపుదల చేస్తే కేవలం ఏడు నిమిషాల సమయం పడుతుందని ఆ సమయం ఎక్కడో ఒకచోట అడ్జస్ట్ అవుతుందని మరి అలాంటి తరుణంలో రైళ్లు నిలిపేందుకు రైల్వే అధికారులు ఎందుకు విముకత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులతో పాటు తాగునీరు, కావలసిన భూములు, భవనాలు అందుబాటులో ఉన్నాయని ఇలాంటి వాతావరణంలో ఉన్న రైల్వే కేంద్రాన్ని అన్ని విధాల అధికారులు నాశనం చేస్తుండడం బాధాకరమన్నారు. మూతపడిన లోకోషడు స్థానంలో ప్రత్యామ్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పదేళ్ల క్రితంకేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీని నిర్వీర్యం చేశారన్నారు. నందలూరులో కొనసాగుతున్న క్రూ కంట్రోల్ కేంద్రాన్ని ఇతర ప్రాంతానికి ఎలా తరలిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ అన్ని విధాల కార్మికులకు అనువుగా ఉన్న కొందరు రైల్వే అధికారులు కావాలని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నందలూరులో రైళ్ళ నిలుపుదలతో పాటు క్రూ కేంద్రం ఎక్కడికి తరలిపోకుండా ఉండేందుకు అలాగే ఈ ప్రాంతంలో అన్ని రకాల రైలు నిలబడేలా చర్యలు తీసుకునేలా ముందుకు సాగుతామని త్వరలో జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డితో చర్చించి ఎంపీ మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నందలూరు రైల్వే కేంద్రాన్ని పరిశీలిస్తామని అప్పటికి కూడా సమస్య పరిష్కారం కాకుంటే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లి రైల్వే బోర్డు అధికారులతో చర్చించి నందలూరు రైల్వే కేంద్రానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మాజీ ఎంపిపి భువన బోయిన లక్ష్మీనరసయ్య, వైసిపి నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డి, గుణ యాదవ్, ఆర్ముగం విశ్వనాథ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్

సచివాలయంలో జెసి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని హసనాపురం గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్ ఖాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో వచ్చే అర్జీదారులకు మెరుగైన సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి తహల్దార్ అరవింద్ కిషోర్, ఎంపిడిఒ హైదర్‌అలీకి సూచించారు.

రాష్ట్ర డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట



మాల కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న సర్పంచ్

మండల కేంద్రంలోని పుల్లంపేట గ్రామ సచివాలయంలో స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ నుంచి నేటి వైసిపి పార్టీలో శ్రీనివాసులు చాలా క్రియాశీలకంగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. మడగలం శ్రీనివాసులు మాట్లా డుతూ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేశానని, ఈ పదవి రావడంలో ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి సహకారం అందించారని తెలి పారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పార్థసారధి, వైసిపి నాయకులు బాబు, పోలిచర్ల సుబ్రహ్మణ్యం, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పర్వీన్‌తాజ్

వైసిపి పాలనలో రైతులకు తప్పని తిప్పలు

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అనంతపురం జిల్లాలో నష్టపోయిన పంటలకు పరిహారం అడిగిన అన్నదాతలపై కేసులు పెట్టడం వైసిపి ప్రభుత్వ అహంకారానికి, రైతు వ్యతిరేక పోకడలకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీమా కోసం రోడ్డెక్కారనే నెపంతో ఉరవకొండలో రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. నాలుగేళ్లుగా సాగు సబ్సిడీలు లేవు, గిట్టుబాటు ధరలు లేవు, ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు లేవని ప్రశ్నించిన రైతులపై కేసులు బనాయించడం సిగ్గు చేటన్నారు. అన్నదాతలకు క్షమాపణ చెప్పి బీమా సమస్యను పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న వారికి డ్రిప్స్ పరికరాలు సరఫరా చేయడంతో పాటు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, ప్రభాకర్, మదార్‌సాబ్ పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-కురబలకోట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి దస్తగిరి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 1631 పనులకు రూ.3.68 కోట్లు ఖర్చు చేశారని, ఆ పనులకు నేటి నుంచి సామాజిక తనిఖీ జరుగుతుందని ఎంపిడిఒ దిలీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం సామాజిక తనిఖీ బృందంతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ హౌసింగ్ ద్వారా 1208 పనులు ఉపాధి హామీలో 423 పనులు జరిగాయని అన్నారు. ఈ పనులను క్షేత్ర స్థాయిలో సామాజిక బృందం అక్రమాలకు తావులేకుండా తనిఖీ చేయాలని అన్నారు. సామాజిక తనిఖీపై నమ్మకం ఉండాలంటే అవినీతి అక్రమాలపై భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరి, ఎస్ఆర్‌పి చంద్రమోహన్, ఎపిఒ వెంకటేశ్, టిఎ పుష్ప, ఉపాధి సిబ్బంది, సామాజిక బృందం పాల్గొన్నారు.



తాగునీటి మోటార్‌కు మరమ్మతులు సిబ్బంది

తాగునీటి మోటర్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని ఆరవపల్లి, బస్టాండ్, ఎన్టీఆర్‌నగర్, పోలీస్ స్టేషన్, రామాలయంవీధి ప్రాంతాలకు తాగు నీరు సరఫరా చేసే గొల్లపల్లి మోటార్ శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. వెంటనే స్పందించిన సర్పంచ్ జంబు సూర్యనారాయణ పంచాయతీ సిబ్బందితో మోటర్ బయటికి తీసి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించి సాయంత్రానికి అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా పునరుద్ధరించారు. కార్యక్రమంలో వాటర్ ఫిట్టర్ సుబ్బయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వృక్షాలతోనే వాతావరణ సమతుల్యం

ప్రజాశక్తి-కలికిరి



బెటాలియన్ ఆవరణంలో మొక్కలు నాటుతున్న ఐజి అజయ్‌భర్దన్

వృక్షాల తోనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని సిఆర్‌పిఎఫ్ ఐజి అజయ్ భర్దన్ అన్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో పాలెం కొండ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ చెట్లు అధికంగా ఉండడం వలన వాతావరణం లో సమతుల్యంగా ఉండి ప్రకృతి మానవాళికి సహకరిస్తుందని, తద్వారా మానవుని జీవన విధానం సానుకూలంగా సాగిపోతుందని తెలిపారు. మారుతున్న కాలం ప్రభావంతో పరిశ్రమలు, వ్యవసాయం పేరుతో చెట్లను అడవులను నరికివేసి మైదానాలుగా మారుస్తున్నారని, దాని వల్ల మానవాళికి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఆ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల ప్రకృతి మానవునికి సాను కూలంగా మారుతుందని తెలిపారు. వృక్షాలను రక్షిస్తే అవి మనలను రక్షిస్తా యని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ కమాండెంట్‌లు రాజేష్‌కుమార్, నీరజ్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్లు శివప్రసాద్, సంజీవ్, నంద, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష' :'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట రూరల్



రాజంపేట : కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి జగనన్న సరక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.మండలంలోని ఊటుకూరు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పృథ్వీరెడ్డి, రాజంపేట రూరల్ అధ్యక్షులు రామ్మోహన్ నాయుడు రాజంపేట గ్రామీణ జెఎసి కన్వీనర్ ఇన్‌ఛార్జి మందరం గంగిరెడ్డి, ఎంపిటిసిలు శేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య, పోలి మురళీరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ సౌమిత్రి చంద్రనాథ్, పెంచలయ్య, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **రాజంపేట :** మండలంలోని కూచువారిపల్లె సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి రూరల్ అధ్యక్షులు రామ్మోహన్ నాయుడు, రాజంపేట గ్రామీణ జెసిఎస్ కన్వీనర్ ఇంచార్జ్ మందరం గంగిరెడ్డి , సర్పంచ్ మంగమ్మ ,వార్డు కౌన్సిలర్ ప్రతినిధి రమేష్ నాయుడు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** స్థానిక సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు 13,14వ వార్డు సచివాలయం ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా పాల్గొన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్ చైర్మన్లు నూర్ అజాం, జింకా చలపతి, కౌన్సి లర్లు, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్ఎ. కరీముల్లా, వైసిపి నాయకులు, అధికారులు, సచివా లయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొ న్నారు. **బి.కొత్తకోట :** మండలంలోని సొరుపు వారిపల్లిలో జగనన్నసురక్ష కార్యక్ర మాన్ని ఎంపిపి లక్ష్మీ నరసమ్మ ఆధ్వ ర్యంలో నిర్వ హించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ చంద్ర యాదవ్, ఎంపిడిఒ శంకరయ్య, తహశీల్దార్ రఫీక్‌అహమ్మద్, మండల ప్రత్యేక ఆహ్వాని తుడు అరుణ్‌కుమార్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఎస్.నాసిర్, వాలంటీర్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** ప్రత్యేక అధికారి సందప్ప ఆధ్వర్యంలో గుండ్లపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మౌలాలి, ఉదయ్‌కుమార్‌రెడ్డి లలితమ్మ ఎంపిటిసి సభ్యురాలు కళావతి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎపిఎం గంగాధ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** నిమ్మనపల్లి సచి వాలయం1, 2 పరిధిలో నిర్వ హించిన జగనన్న సురక్ష గ్రామసభలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్.ఐ రమణా రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రామ మోహన్ రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, మహ మ్మద్‌రఫీ, మండల ప్రత్యేకఅధికారి వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ సి.ఆర్. మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం తవళం పంచాయితీలోని చౌకిల్లవారిపల్లి, చింతలవారిపల్లిలో స్థానిక నాయకులు శంకర, గంగాధర, రవి, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్ఐ.రమణారెడ్డి, మండల సచివాలయాలకు కన్వీనర్ రామమోహన్‌రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించారు. గత నాలుగేళ్ల వైసిపి పాలనలో పజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజల కష్టాలను స్వయంగా చూసి, అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి అధికారం చేపట్టేలా ఆదరించాలని కోరారు. ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జయప్రకాష్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, సర్పంచులు సుబ్రమణ్యం, చెంద్రాయుడు, వైసిపి నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, హరిబాబు, రవీంద్రరెడ్డి భాస్కర, నవీన్, తహశీల్దార్ సిఆర్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, డిటి సిరాజుద్దీన్, ఎస్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

దిశ యాప్ మహిళలకు రక్షణ కవచం

ప్రజాశక్తి-ములకలచెరువు

దిశ యాప్ గ్రామాల్లోని మహిళలకు రక్షణ కవచం లాంటిదని స్థానిక ఎస్ఎస్ఐ గాయిత్రి పేర్కొన్నారు. గురువారం మండలంలోని సోంపల్లెలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎస్ఐ గాయిత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లోని మహిళల సెల్‌ఫోన్‌లో తప్పని సరిగా దిశయాప్ను డౌన్‌లోడ్ చేసుకో వాలన్నారు. గ్రామాల్లో ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు. యువకులు అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు జరిపితే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ నజీర్ పాల్గొన్నారు.

కంచె ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాశక్తి-పీలేరు

పట్టణానికి చెందిన జరీనాబీ వ్యవసాయ భూమిలోని కంచెను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు శుక్రవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీలేరు మండలం, అగ్రహారం పంచాయతీ సర్వే నెంబర్ 246/1లో 75సెంట్ల స్థలం ఉందన్నారు. ఆ స్థలంలో తాము ఇటీవల ఉలవలు సాగు చేశానన్నారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్థల సంరక్షణ కోసం దాని చుట్టూ ఏర్పాటు చేసుకున్న కంచెను ధ్వంసం చేశారని, తనకు కొందరు వ్యక్తులపై అనుమానం ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలియపరిచారు. పోలీసులు విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేసుకుంటోంది.

ఎంపీ కృషితో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల

ప్రజాశక్తి-ఓబులవారిపల్లె

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో రాజంపేట, రైల్వేకోడూరు, నందలూరులో ఈనెల 10న ఉంచి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేందుకు రైల్వేశాఖ నుంచి అనుమతులు వచ్చాయని డిఆర్ యుసిసి మెంబర్ తల్లం భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రైళ్ల నిలుపుదల గురించి ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, గుంతకల్లు డిఆర్ఎంలకు వినతి పత్రం సమర్పిం చామన్నారు. రైల్వేకోడూరులో కాచిగూడ, చెన్నై, చంగల్పట్టు ఎక్స్‌ప్రెస్, రాజంపేటలో ముంబై, మదురై ఎక్స్‌ప్రెస్, నందలూరులో హరిప్రియ తిరుమల ఓబు లవారిపల్లిలో రాయలసీమ హరిప్రియలకు లకు స్టాపింగ్ కల్పించినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొర ముట్ల శ్రీనివాసులు, మేడా ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.


ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

రాజంపేట అర్బన్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మాజీ డిఆర్‌డిఎ రాష్ట్ర అధ్యక్షులు, యల్లటూరు శ్రీనివాసరాజు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. **బి.కొత్తకోట :** ఎంఆర్‌పిఎస్ నాయకుల పట్టణంలోని జ్యోతిచౌక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు భవాని వెంకటేష్, పలక రవి, మండల కన్వీనర్ చౌడప్ప, కో-కన్వీనర్ గట్టురమణ, గణపతి,పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** స్థానిక బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రెడ్డినారాయణ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, రమేష్‌బాబు, రెడ్డిప్రసాద్, శివ, ఓబులేష్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవంచ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.రవి,ె ఒడ్డిశేఖర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాలిటెక్నిక్ ఫలితాల్లో సత్తాచాటిన ఎంజెఆర్ విద్యార్థులు


ప్రజాశక్తి-పీలేరు

పాలిటెక్నిక్ కోర్సు మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పీలేరు లోని ఎంజెఆర్ ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్‌బిటిఇటి విడుదల చేసిన పాలిటెక్నిక్ కోర్సుల్లోని ఐదు విభాగాల్లోనూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారన్నారు. పాలిటెక్నిక్ సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకా నికల్ విభాగంలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో కురవ లావణ్య 955, టి.భవాని 919, ఎం. నరసింహ 881, సి.మానస 895, బి. రూప 893, , బి.తరుణ్‌కుమార్ 877, బి.రెడ్డిప్రసాద్ 831, పి.ఈశ్వరమ్మ 817, బి.దినేష్‌రెడ్డి 815 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సొంతం చేసుకోవడంతో చైర్మన్, పాలిటెక్నిక్ విభాగం ప్రిన్సిపల్‌ఎస్.రెడ్డి ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ కె.కల్పన, విభాగాధితులు వి.సుభాషిణి, ఎస్. సుహేల్ బాష, ఎస్. భరత్‌కిషోర్, ఎస్.వెంకటసాయి. అధ్యాపక బృందం అభినందించారు.



ప్రతిభ చాటిన విద్యార్థులు

ఉపాధ్యాయుడికి సన్మానం



చాపాడు : ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

అట్లూరు : స్థానిక ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బద్వేల్ మండలానికి బదిలీపై వెళుతున్న గోపాల్‌రెడ్డికి శుక్రవారం శ్రీశక్తి భవనంలో ఎంఈఓ విలియంరాజు అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుదీర్ఘ సేవలందించి బదిలీపై వెళ్లడం బాధాగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులకు, అధికారులకు మధ్య వారిధిగా పేరు సంపాదించడం చాలాకాలం మండలంలో సేవలందించడం గోపాల్‌రెడ్డికే సాధ్యమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుజాతమ్మ ఎంఇఒ-2 ఖాదరవల్లి, పంచి ఎల్లమ్మ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మామిడి బాబు, రామాంజనేయరెడ్డి, ఆది కృష్ణారెడ్డి, సచింద్రా, అంకిరెడ్డి, మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

చెన్నూరు : మండల విద్యాశాఖ అధికారి షర్మిల రాణి బదిలీపై వెళ్లడంతో ఆమెను శుక్రవారం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది పాటు చెన్నూరు మండలం విద్యాధికారిగా పనిచేశానని తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, ఎంపిడిఒ సురేష్ బాబు, ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, అరుణ కుమారి, పద్మనాభయ్య, రమణయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని జగదంపల్లెలో రూ.11.25లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు పట్టణం జగదంపల్లి నందు పర్యటించిన సమయంలో స్థానిక మహిళలు, ప్రజలు తమ వీధిలో రోడ్డును నిర్మించాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకురాగా ప్రజల కోరిక మేరకు సిసి రోడ్డు మంజూరు చేశారని ఉప సర్పంచ్ తోట శివసాయి తెలిపారు. అనంతరం ం పట్టణంలోని చిత్తంనగర్ లో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, టూరిజం డైరెక్టర్ మండల నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, పంచా యతీరాజ్ డిఇఇ బాలనరసింహులు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, పట్టణ కన్వీనర్ రమేష్, రవుఫ్, ఫారుఖ్, కరీముల్లా, జావేద్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్ కో-ఆర్డినేటర్‌గా గుర్రప్ప

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

స్వచ్ఛ భారత్ మిషన్-2 మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్‌గా పి.గుర్రప్పను నియమిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శేషగిరి రావును పి.గుర్రప్ప కలిసి తన నియామక పత్రాన్ని అందించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సాక్షర భారత్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని 2018లో అప్పటి ప్రభుత్వం తొలగించిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వీరిని స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ-2 లో తిరిగి భాగస్వామ్యులను చేస్తూ అవుట్ సోర్సింగ్ ద్వారా మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్స్ గా ప్రభుత్వం నియమించిందన్నారు. ఆమేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ వీరిని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియమించారు. వీరు గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి వనరులు, పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కల్పి స్తారని అన్నారు



కానిస్టేబుల్ శివప్రసాద్ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు

గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

- నివాళి అర్పించిన ఎస్‌పి, డిఎస్‌పి

ప్రజాశక్తి-రాజంపేట రూరల్

మన్నూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కంటా శివప్రసాద్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు కానిస్టేబుల్ మృతదేహానికి పూలమాలే వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. రాజంపేట డిఎస్‌పి చైతన్య, పోలీసు సిబ్బందితో కలసి శివప్రసాద్ మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని, కుటుం బానికి పోలీసు శాఖ అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. దహన సంస్కా రాలు నిమిత్తం పోలీసు శాఖ నుంచి రూ.25 వేలు మృతుడి భార్య గౌరీకి అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి వెంట ఎస్ఐ భక్తవత్సలం, జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు బి.వెంకట్‌యాదవ్, ఎస్.రాజేష్, జి.లక్ష్మీకర్, జి.హుస్సేన్, మన్నూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



డిజిటల్ విద్యపై శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు

డిజిటల్ విద్యపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-కలికిరి

రెండు రోజులపాటు కలికిరి జెఎన్‌టియులో మొదటి బ్యాచ్ ఉపాధ్యాయులకు నిర్వహించిన డిజిటల్ ఎడ్యుకేషన్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. స్థానిక పట్టణంలోని జెఎన్‌టియు కళాశాల ఆవరణలో పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ, కలకడ, కె.వి.పల్లి, రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలాలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రెండవ బ్యాచ్ పీలేరు, కలికిరి, సంబేపల్లి మండలాల నుండి 244 ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కలికిరి ఎంఇఒలు ఎస్.కరిముల్లా, జి.నాగార్జున, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా, ప్రపంచంతో పోటీపడే విధంగా తయారు చేయాలని దృఢ సంకల్పంతో డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రారంభించిందని అన్నారు.

ప్రజలకు అందబాటులో వైద్య సేవలు

ప్రజాశక్తి-చెన్నూరు

ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ చెన్నారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఓపి సంఖ్య 100 నుంచి 130కి చేరిందని తెలిపారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో, ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఓపితోపాటు, ప్రతి సోమవారం చర్మ వ్యాధుల డాక్టర్, జనరల్ మెడికల్ డాక్టర్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ బి చెన్నారెడ్డి, ఆసుపత్రికి సంబంధించి కొన్ని సమస్యలను ఎంపిడిఒ సురేష్ బాబు, ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, చల్ల వెంకటసుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

హత్య కేసులో నిందితుడు గూడూరు సుబ్రహ్మణ్యం రాజును అరెస్టు చేసినట్లు ఎస్ఐ మోహన్‌కుమార్ గౌడ్ తెలిపారు. గత ఏడాది వెలుగుండ్ల నీలకంఠం అనే వ్యక్తిపై సుబ్రహ్మణ్యం రాజు దాడి చేసి గాయపరచడంతో చికిత్స పొం దుతూ మర ణించడంతో హత్య కేసుగా నమోదైందని అన్నారు. ఈ కేసుకు సంబంధించి గత గురువారం మండలంలోని అనంతరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మాధవరం పోడుకు చెందిన గూడూరు సుబ్రహ్మణ్యం రాజును అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు పంపామని ఎస్ఐ తెలిపారు.